# రాబోయే పంచాయితీ ఎన్నికల్లో అన్ని స్థానాలు గెలిచి చరిత్ర తిరగ రాస్తాం



కోసిగి జులై5 (నవభూమి) రాబోయే పంచాయతీ ఎన్నికల్లో కోసిగి తోపాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో అత్యధిక మెజార్టీతో గెలుపొంది అన్ని స్థానాలను కైవసం చేసుకొని టీడీపీజెండాను ఎగురవేసి చరిత్ర సృష్టిస్తామని కోసిగి మండలం టీడీపీ నాయకులు .ముత్తురెడ్డి, రామిరెడ్డి, అయ్యన్న, తోవి రామకృష్ణ నర్సా రెడ్డి ,వక్రాని వెంకటేశులు లు ధీమా వ్యక్తంచేశారు. శనివారం నాడు వారు.కోసిగిటౌన్ లో ప్రభుత్వం చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని గడప, గడపకు వెళ్లి మొదటి సంవత్సరలో ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధి ని వారు ప్రజలకు వివరించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి లు మండలంలో చేసిన అభివృద్ధి ని చూపించి స్థానిక సంస్థ ల ఎన్నికల్లో అత్యధిక సర్పంచ్ స్థానాలను గెలుచు కుంటామన్నారు. ఇందుకు సంబంధించి మంత్రాలయం ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డికి మాట కూడా ఇచ్చామని, ఇచ్చిన మాటను నిలబెట్టు కుంటామని వారు అన్నారు. ఇప్పటికే ఇచ్చిన హామీలతో 70 శాతం హామీలు ఆములు చేశామని, రాబెయే రోజుల్లో మరిన్ని హామీలు అమలు కానున్నాయని,వారు అన్నారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు లాగా పాలన ముందుకు సాగుతుందన్నారు.ఇందులో మండల టీడీపీ నాయకులు వక్రాని వెంకటేశులు హెూలాగుండా కోసిగయ్య అరివిలి వీరేశ్, నాదిగేని తాయన్న,వందగల్లు కోసిగయ్య,సాతనూర్ కోసిగయ్య, సొట్టయ్య,సంజీవయ్య,గారి ఈ రన్న పోతుల వీరారెడ్డి గాలెం వీరేశ్,తోపాటు పెద్దయెత్తునకోసిగి టౌన్ టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లింగపాలెం మండల అధ్యక్షుడిగా అన్నపనేని శాంతారావు ఏకగ్రీవ ఎంపిక



దెందులూరు జులై 5 నవభూమి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు పార్టీ నాయకులను కార్యకర్తలను సమన్వయం చేసుకొని వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తానని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అయ్యప్పరాజు గూడెం గ్రామానికి చెందిన గ్రామ ఉప సర్పంచ్ అన్నపనేని శాంతారావు అన్నారు నూతన వైసీపీ లింగపాలెం మండల వైసీపీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎంపికయ్యారు ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గం లింగపాలెం మండల వై.సి.పి మండల పార్టీ అధ్యక్షులుగా నియమితులైన సీనియర్ నాయకులు శ్రీ అన్నపనేని శాంతారావు కి చింతలపూడి నియోజకవర్గంలోని పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు లింగపాలెం మండలంలోని వైసీపీ నాయకులు కార్యకర్తలు అయ్యప్ప రాజు గూడెం ప్రగతిపురం కాలనీ లకు చెందిన పలువురు వైసీపీ కార్యకర్తలు శాంతారావుకు బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మీరు ఇలాంటి ఉన్నత పదవులు మరెన్నో అధిరోహించాలని ప్రజా సేవలో ముందుకు నడవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని పలువురు ఆకాంక్షించారు

## గాలాయి గూడెంలో వర్షపు నీరు బయటకు వెళ్లేలా పనులు చేస్తున్న టిడిపి జనసేన నాయకులు



దెందులూరు జులై 5 నవభూమి వర్షాలు ప్రారంభమైన నేపథ్యంలో మురుగునీరు నిలువ ఉండి గాలాయగూడెం గ్రామస్తులు అనారోగ్యం భారిన పడకుండా ఉండేందుకు ముందస్తు చర్యలో భాగంగా వర్షపు నీటిని బయటకు వెళ్లే విధంగా గాలాయగూడెం సహకార సంఘం బ్యాంకు అధ్యక్షులు పూజారి వెంకటరత్నం నాయుడు, గాలాయగూడెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూజారి శ్రీనివాసరావు, తెలుగు యువత నాయకుడు దోరేపల్లి రమేష్, క్లస్టర్ ఇంచార్జ్ ఏనుగు రామకృష్ణ, పూజారి రాజశేఖర్, టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలతో కలిసి నీరు నిలవ లేకుండా ఉండేందుకు జెసిబి తో మురుగు నీరు బయటకు వెళ్లే పనులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన నాయకులు దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మద్దాల దయానందరాజు, టిడిపి నాయి బ్రాహ్మణ సాధికార సంఘం అధ్యక్షులు కొప్పాక వెంకటేశ్వరరావు కొండ, టిడిపి నాయకులు వీరంకి రామకృష్ణ, పూజారి దుర్గారావు,

## సంక్షే మాభివృద్ధి ధ్యేయంగా సుపరిపానలో తొలి అడుగు

### ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్. ఎరిక్షన్ బాబు

### నియోజకవర్గ పరిశీలకులు నాదెండ్ల బ్రహ్మం చౌదరి

### ఒంగోలు బిరో లక్ష్మణ్ బడిపాటి





ఒంగోలు-నవభూమి: దోర్నాల.పట్టణంలోని అమ్మవారిశాల బజారులో సుపరిపాలన లో తొలి ఏడాది సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు . మరియు పరిశీలకులు నాదెండ్ల బ్రహ్మం చౌదరి పాల్గొన్నారు. సుపరిపాలనలో భాగంగా ప్రతి ఒక్కరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని, సంక్షేమం, అభివృద్ధి దిశగా రాష్ట్రం ప్రయాణిస్తుందని తెలిపారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు... కార్యక్రమంలో మండల టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## గిద్దలూరు పర్యటనలో ఎంపీ మాగుంట. ఎంఎల్ఏ ఆశోక్ రెడ్డి

ఒంగోలు-నవభూమి: గిద్దలూరు. నియోజకవర్గం రాచర్లలో జే.పి. చెరువు గ్రామంలో శ్రీ నెమిలిగండ్ల రంగనాయకస్వామివారి దేవస్థాన అభివృద్ధి పై దేవాదాయ మరియు అటవీ శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి , గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి .ఇతర నాయకులు



### ఎమ్మెల్యే పల్లె సింధూర ఇంటింటికి కార్యక్రమంలో

# ప్రజల నుంచి అనూహ్య స్పందన

- అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తాం
- చంద్రన్నది ప్రజా ప్రభుత్వం.... ప్రజా సంక్షేమ ప్రభుత్వం
- సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం







అనంతపురం జూలై 05 నవభూమి నియోజకవర్గంలోని పుట్టపర్తి మండలంలోని కొట్లపల్లి గ్రామంలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి కూటమి ప్రభుత్వం పాలన అనే కార్యక్రమానికి శనివారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరయ్యారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూరకు అనుహ్యంగా 90 సంవత్సరాల వృద్ధురాలు చక్రమ్మ ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా డ్యాన్స్ చేస్తూ పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేయి పట్టుకొని నేను సైతం అంటూ ఇంటింటి కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా స్థానికులతో కలసి తిరిగారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మా లాంటి వృద్ధులకు పెద్ద కొడుకుగా ప్రతి నెల రూ. 4000 పెన్షన్ ఇవ్వడం వల్లనే సమాజంలో గౌరవంగా బతుకుతూ ఎంతో ఆనందంగా జీవితం గడుపుతున్నామని 90 ఏళ్ల వృద్ధురాలు చక్రమ్మ ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి పేద మెుహాల్లో చిరునవ్వులు చూడాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయమని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ఇంటింటికి కూటమిపాలన కార్యక్రమాన్ని చేపట్టి ప్రజల సమస్యలను తెలుసుకునేందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. ఏ గ్రామంలో చూసిన తనకు ప్రజల నుంచి ఆదరాభిమానాలు లభిస్తున్నాయని కూటమి ప్రభుత్వానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోందన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులను అడిగి తెలుసుకుంటుంటే ఆ కుటుంబాల్లో ఆనందం తో పాటు చిరునవ్వు కనబడుతోందన్నారు. ఇలాంటి మంచి ప్రభుత్వం చిరకాలం ఉండాలని ప్రజలు కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. ఇది ప్రజా ప్రభుత్వమని ప్రజల సంక్షేమం కోసం పనిచేసే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అనంతరం అదే గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి విజిట్ చేశారు. ఆ పాఠశాలలో రెండో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎమ్మెల్యే సైన్స్ పాఠాన్ని బోధించారు. రోడ్డు ఎలా దాటాలి. రోడ్డు దాటి వెళ్ళేటప్పుడు సిగ్నల్స్ పడినప్పుడు ఏ విధంగా ముందుకు వెళ్లాలి అని విద్యార్థులకు అర్థమయ్యేలా ఎమ్మెల్యే పల్లె సింధురారెడ్డి విద్యార్థులకు బోధించారు.ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్ళే కార్యక్రమంలో భాగంగా కొట్లపల్లి గ్రామంలో గ్రామ సచివాలయాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది హాజరు పట్టిని పరిశీలించి హాజరు కాని ఉద్యోగులకు హాజరు పట్టికలో సెలవు దిద్దారు. గ్రామంలో త్రాగు నీటి సమస్య ఉందని స్థానిక గ్రామస్తులు ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి త్రాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని గ్రామ సచివాలయం కార్యదర్శి గణేష్ కి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆదేశించారు. త్రాగునీటి సమస్య తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామంలో రచ్చబండ మీద ఆరుగురు మీద ఇంటి వద్ద కూర్చున్న వృద్ధులను వికలాంగులను ఇతంతువులను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆప్యాయంగా పలకరించి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు మీకు సక్రమంగా అందుతున్నాయా లేవా అని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా సమస్యకు ఉండి తన దృష్టికి తీసుకోస్తే తక్షణమే వాటీ పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని వారికి హామీ ఇచ్చారు.పుట్టపర్తి మండల టిడిపి కన్వీనర్ విజయ్ కుమార్ తండ్రి దినకర్మకు హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.పుట్టపర్తి మండల టిడిపి కన్వీనర్ కొండూరు విజయకుమార్ తండ్రి కొండూరు వెంకటేష్ ఈ మధ్యకాలంలో మృతి చెందడంతో శనివారం నిర్వహించిన దినకర్మ కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ రఘునాథరెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కొండూరు వెంకటేష్ సమాధి వద్ద పూలమాలవేసి వారు నివాళు లర్పించారు. మాజీ సర్పంచ్ కొండూరు వెంకటేష్ గారు లేని లోటు తెలుగుదేశం పార్టీకి, ఆ కుటుంబానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.కొండూరు వెంకటేష్ తెలుగుదేశం పార్టీలో అత్యంత సీనియర్ నాయకుడని , సర్పంచ్ గా ఈ గ్రామ ప్రజలకు ఎనలేని సేవలు అందించారని , పార్టీ కోసం ఎంతో కష్టపడి పనిచేశారని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కొనియాడారు. మృతుని కుటుంబాన్ని ఎమ్మెల్యే ,మాజీ మంత్రి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అదే గ్రామంలో ఎస్సీ కుటుంబానికి చెందిన సాలెమ్మ మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించారు. మృతురాలు సాలెమ్మ భౌతికాయానికి ఎమ్మెల్యే,మాజీ మంత్రి పూలమాలవేసి నివాళులర్పించారు. అన్ని విధాలుగా ఆ కుటుంబానికి అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు.

### కూటమి ప్రభుత్వం పార్టీలతో సంబంధం లేకుండా

# అందరికీ తల్లికి వందనం అందించాం

- దెందులూరు ఎమ్మెల్యే ఎమ్మెల్యే చింతమనేని





దెందులూరు జులై 5 నవభూమి "కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దోచిన ప్రతీ ఒక్కరు నుంచి ఆఖరి రూపాయి సహా రికవరీ చేస్తాం - దెందులూరు నియోజకవర్గ మొత్తం మీద ఎక్కడైనా వీళ్ళు వైసీపీ నాయకులు, కార్యకర్తలు అని లేదా, వీళ్ల మనుషులు వైసిపి జెండా మోసారు అనే వివక్షతో అయినా ఏ ఒక్క తల్లి కైనా వాళ్ళ బిడ్డ కైనా తల్లికి వందనం ఇవ్వకుండా మేము ఆపామని నిరూపించగలరా? వివక్ష లేని పాలనే మా విధానం. మీకు అసలు నీతి, నిజాయితి గురించి మాట్లాడే కనీస అర్హత ఇంకా ఉందా?? ": వైసిపి నాయకులను ఉద్దేశించి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వ్యాఖ్య"ఏడాది సుపరిపాలనలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో దెందులూరు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి దిశగా కృషి చేస్తున్నాం - దోచుకోవటమే లక్ష్యంగా గత వైసిపి నాయకులు పాలన చేసి దెందులూరు నియోజకవర్గాన్ని సర్వ నాశనం చేశారు - పైగా కనీసం ఆత్మసాక్షి అనేది కూడా లేకుండా ఆరోపణలు చేస్తున్నారు. దెందులూరు నియోజకవర్గంలో కాలనీల నిర్మాణాల పేరుతో దోచింది ఎన్ని కోట్ల రూపాయలో లెక్కలు తేల్చటానికి బహిరంగ చర్చకు సిద్ధమా?.. ఇళ్ళల్లో మీటింగ్ లు పెట్టుకుని రెచ్చి పోవడం కాదు. సిద్ధం అంటే బహిరంగం గానే చర్చిద్దాం - అభివృద్ధి పేరుతో కోట్ల రూపాయలు దోపిడి చేసిన ప్రతి ఒక్కరి నుంచి ప్రజా ధనాన్ని తిరిగి రికవరీ చేసి కట్టిస్తాం. మీలాగా ప్రజలను వేధించే కక్ష సాధింపు పరిపాలన కూటమి ప్రభుత్వం చేయదు. దెందులూరు నియోజకవర్గం మొత్తంమీద వైసీపీ కార్యకర్తలు గాని, నాయకుల పిల్లలకు గానీ లేదా వైసిపి జెండా మోసారనే వివక్షతో ఏ ఒక్క తల్లి కైనా, బిడ్డకైనా తల్లికి వందనం ఇవ్వలేదని నిరూపించగలరా? అని ప్రశ్నిస్తున్నాను " : దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ వెల్లడి- పెదవేగి లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారూ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెదవేగి మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ పనులను, అదేవిధంగా వివిధ శాఖల పనితీరును ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్వయంగా సమీక్షించారు.

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆలూరు సాంబశివారెడ్డి నియామకం

- జగనన్నకు కృతజ్ఞతలు తెలిపిన ఆలూరు



అనంతపురం జూలై 05 నవభూమి వైసిపి పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, అనంతపురం జిల్లాకు చెందిన పార్టీ ఎన్ఆర్ఐ వింగ్ కో-ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డిని పార్టీ "రాష్ట్ర ప్రధాన కార్యదర్శి"గా నియమించారు.కూటమి ప్రభుత్వం దాఖలు చేసిన అక్రమ కేసు కారణంగా, పార్టీ అనుబంధ విభాగాల ఇన్‌ఛార్జ్ డా. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అందుబాటులో లేరు. ఆయన తిరిగి వచ్చే వరకు, ఆలూరు సాంబశివారెడ్డి తాత్కాలికంగా పార్టీ అనుబంధ విభాగాల వ్యవహారాలను పర్యవేక్షిస్తారని పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది.తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డికి ఆలూరు సాంబశివారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.పార్టీకి అండగా ఉంటూ, పార్టీ బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. అలాగే, పార్టీ అనుబంధ విభాగాల వ్యవహారాలను జగనన్న సూచనల మేరకు పర్యవేక్షిస్తానని స్పష్టం చేశారు.

## చిత్తా శౌరి రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నోటు పుస్తకాల పంపిణీ




కాశినాయన జులై 05 (నవభూమి) శనివారం చిత్తా శౌరి రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ సహకారంతో సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్. గీత, తోమాస్ రెడ్డి చిత్తా దంపతుల ఆధ్వర్యంలో వారి ప్రతినిదులు ఎల్. ప్రసాద్ రెడ్డి జి శ్రీకాంత్ రెడ్డి కాశినాయన మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలైన పిట్టిగుంట, ఉప్పలూరు,నరసాపురం, మూలపల్లె, మిద్దెల, గంగనపల్లె, గొంటువారి పల్లె, నాయినిపల్లె, ఆకుల నారాయణ పల్లె, కొండరాజుపల్లె, కే.ఎన్. కొట్టాల గ్రామాలలో చదువుతున్న బాల బాలికలు 595 మందికి 1785 నోటు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని పేద పిల్లలకు సహాయ సహకారం అందించాలనే ఉద్దేశంతో ఈ నోటు పుస్తకాల పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరై సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటింటి చెత్త సేకరణ వేగవంతం చేయాలి

### జిల్లా పరిషత్ సీఈఓ ఎం శ్రీహరి వెల్లడి





దెందులూరు జులై 5 నవభూమి అన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు తప్పనిసరిగా ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసి నిర్వహించాలని ఏలూరు జిల్లా పరిషత్ సీఈవో ఎం శ్రీహరి అన్నారు శనివారం దెందులూరు మండలంలోని సోమవరప్పాడు గ్రామంలో ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు.అనంతరం పోతునూరు గ్రామాల్లో ఇంటింటి చెత్త సేకరణ పనులను దెందులూరు ఎంపీడీవో కంతేటి శ్రీదేవి తో కలిసి పరిశీలించారు.వేగంగా ప్రతి ఇంటి నుంచి చెత్తను సేకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి క్లస్టర్ ఇంచార్జ బొడ్డేటి మోహన్ బాబు.గ్రామ టీడీపీ అధ్యక్షుడు నున్న లక్ష్మణ్ బాబు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపిన మాగుంట



ఒంగోలు-నవభూమి: హిందువుల తొలి పండుగగా ఖ్యాతి చెందిన తొలి ఏకాదశి పండుగకు ప్రత్యేక స్థానమున్నది. సంవత్సరంలో వచ్చే 24 ఏకాదసులలో ఆషాడ శుద్ధ ఏకాదశినాటి నుండి శ్రీ మహా విష్ణువు నాలుగు నెలలపాటు యోగ నిద్రకై క్షీర సాగరంలో శేషతల్పంపై శయనిస్తాడు. ఈ రోజున ఉపవాసం వుండి, జాగరణ చేసి, శ్రీ మహా విష్ణువును పూజించినచో విశేష ఫలితాలు మనకు కలుగుతాయని పురాణాలు తెలియజేస్తూన్నాయి.కనుక, జిల్లా ప్రజలందరూ తొలి ఏకాదశి రోజున ఉపవాసం వుండి, జాగరణ చేసి, శ్రీ మహా విష్ణువును పూజించి విశేష ఫలితాలు పొందవలసినదిగా కోరుచూ తొలి ఏకాదశి పండుగ శుభాకాంక్షలు తెలియజేయుచున్నాము.

## మూగలదొడ్డిలో కొత్త వీధి లైట్లు ఏర్పాటు



కోసిగి జులై 5 (నవభూమి) కోసిగి మండలం పరిధిలోని మూగలదొడ్డి గ్రామంలో మొహారం పండుగ సందర్భంగా కొత్త వీధి లైట్లు వేయించినట్లు గ్రామ సర్పంచ్ శివమ్మ ఆమె భర్త సోమేశ్ లు శనివారం నాడు తెలిపారు.గ్రామానికి అతి పెద్ద పండుగ అయిన పీర్ల పండుగ సందర్భంగా గ్రామంలోని అన్ని తాగునీటి ట్యాంక్ కు శుభ్రం చేయించి క్లోరినేషన్ చేయించి నట్లు తెలిపారు.గ్రామ ప్రజలు కూడా చైతన్యం కలిగి తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని, తాగునీటి ని పొదుపుగా వాడుకుంటూ కాచి వడబోసి చల్లార్చిన నీటినే తాగాలని వారుకోరారు. వర్ష కాలాన్ని దృష్టిలో ఉంచుకొని అన్ని జాగ్రత్తలు తీసుకొని సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

నవభూమి

www.navabhoomi.in

7 విజయవాడ
ఆదివారం
06 , జూలై,2025


# బోరు బావి మోటార్లకు మీటర్ విధానాన్ని వెనక్కు తీసుకోవాలి:సీపీఐ




**కోసిగి జులై 05(నవభూమి)**భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు రైతులకు సంబంధించిన బోరు.బావిలకు సంబందించిన మోటార్లకు మీటర్లు బిగించరాదని సిపిఐ మండల కార్యదర్శి ఎం. గోపాల్, మండల సహాయ కార్యదర్శి పి. సుధాకర్ లు శనివారం కోసిగి మండల కరెంటు ఏ ఈ. వీరేష్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గత అధికార పక్షంలో ఉన్న ప్పుడు నారా చంద్రబాబు నాయుడు బోరు, బావి, మోటర్లకు మీటర్లు బిగిస్తామంటే చంద్రబాబు నాయుడు ఒప్పుకోలేదు అని ఇప్పుడు తమ కూటమి ప్రభుత్వం లో రైతులకు బిల్లులు భారం వేస్తే ఎక్కడినుంచి కడతారని ఇప్పటికే వర్షాలు లేక పంటలు పండక అప్పుల పాలు అయినారని వారు అన్నారు. మండలంలో పేద రైతులు బోర్ వేయించడానికి కొన్ని లక్షలు అప్పులు తెచ్చి వేయిస్తున్నారని లక్షలు పెట్టిన ఒక్క ఇంచు లేదా హాఫ్ ఇంచ్ నీకు కూడా రాని దిన స్థితిలో రైతులు ఉంటే మీటర్లు బిగించడం సరైన నిర్ణయం కాదని వారు అన్నారు. ప్రతి సారి రైతులకు పంటలు పండక సరైన గిట్టు ధరలు లేక తీవ్రంగా నష్టపోతున్నారు అన్నారు. కూటమి ప్రభుత్వము వచ్చి సంవత్సరం పూర్తి అయ్యిందని రైతులకు సంబంధించిన అన్నదాత సుఖీభవ 20 వేలు రైతుల అకౌంట్ లోకి జమ చేయాలనీ అలాగే మోటర్లకు మీటర్లు బిగించే విధానాన్ని వెనక్కి తీసుకోవాలని వారు కోరారు..ఈ కార్యక్రమంలో కోసిగి సిపిఐ టౌన్ సెక్రెటరీ చాంద్ భాషా,డి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు ఓంకార్ స్వామి కోసిగి రైతు సంఘం మండల అధ్యక్షుడు ముఖ్యప్ప , ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులువీరేష్ వివిధ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బీవీ





**ఎమ్మిగనూరు, జూలై 5 (నవభూమి):** కూటమి ప్రభుత్వం ఏడాది పాలన సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు పేరుతో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వరరెడ్డి శుక్రవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు.సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నందవరం మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యక్రమాలు వివరించి ఏడాదిలో ఏం చేశారో భవిష్యత్తులో ఏం చేస్తారో అనే అంశాలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం ఎస్సీ కాలనీ నుంచి మాల వీధి, ఈశ్వర స్వామి దేవాలయం, కలుగొడ్డు గుడి, మసీదు వీధి, లింగాయత్ వీధి, వడ్డే వీధి, తెలుగు వారి వీధి, బుక్ ఇట్ల వీధి బంగారమ్మ దేవాలయం, కుమ్మరి వీధిలో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి,ఇంటింటికీ వెళ్లి ఏడాది కూటమి పాలనపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు,అనంతర ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కుటుంబ ప్రభుత్వం సాగుతుందని అన్నారు.ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో నందవరం మండల అధ్యక్షులు ఖాసీం వల్లి, మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ మల్లయ్య, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పుష్పవతి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవరావు దేశాయ్, నాగరాజుగౌడ్, చిన్న రాముడు, మండల తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో పుల్లయ్య, వెలుగు ఏటీఎం రాఘవేంద్ర, సీసీ ముక్కన్న,వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు,కార్యకర్తలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఒంగోలులో వైద్య సేవల విస్తరణకు ప్రభుత్వానికి వినతి: కాంగ్రెస్ నేత బిఆర్ గౌస్



**ఒంగోలు, జూలై 5 (నవభూమి)** ఒంగోలు నగరంలో ప్రాథమిక ఆరోగ్య సేవలను మెరుగుపర్చాల్సిన అవసరం ఉన్నదని, ప్రతి డివిజన్‌కి ఒక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బి.ఆర్. గౌస్ ప్రభుత్వాన్ని కోరారు.ప్రస్తుతం నగరంలోని 50 డివిజన్లలో చిన్నపాటి వైద్య అవసరాలకైనా ప్రజలు ప్రైవేటు ఆర్ఎంపీ డాక్టర్లను, లేదా అధిక ఖర్చుతో కూడిన కార్పొరేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తున్న పరిస్థితి నెలకొంది. ఈ తరహా ఖర్చులు సామాన్య ప్రజల సామర్థ్యానికి మించి ఉంటాయని గౌస్ ఆవేదన వ్యక్తం చేశారు.రానున్న వర్షాకాలంలో అంటువ్యాధులు, సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని గౌస్ హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ప్రజలకు సకాలంలో వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వం వెంటనే స్పందించి నగరంలోని ప్రతి డివిజన్లో 24 గంటలు సేవలందించే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ప్రాథమిక వైద్య సేవలు ప్రభుత్వం అందించగలిగితే ప్రజల ఆరోగ్యం మెరుగవడంతో పాటు ప్రైవేటు వైద్య ఖర్చుల భారం కూడా తగ్గుతుందని గౌస్ అభిప్రాయపడ్డారు.

# విద్యుత్ సబ్ స్టేషన్ శంకుస్థాపన పనులు పరిశీలించిన గూడూరి



**పుల్లలచెరువు-నవభూమి:** ఈనెల 11వ తేదీన పుల్లలచెరువు మండలం ఐటీ వరం గ్రామంలో 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ శంకుస్థాపన జులై 11వ తేదీన కార్యక్రమానికి విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి. రవికుమార్ , రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు . డోలా బాల వీరాంజనేయ స్వామి మరియు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి హాజరవుతారు. ఈ సందర్భంగా కార్యక్రమ పనులను పరిశీలించిన యర్రగొండపాలెం టిడిపి ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు , అధికారులు మరియు కూటమి నాయకులు.

# బైపాస్‌లో రోడ్డు ప్రమాదం భార్యాభర్తలకు తీవ్ర గాయాలు

**అమలాపురంజూలై5. (నవభూమిప్రతినిధి)**అమలాపురం సమీపంలోని కామనగరువు గ్రామ పరిధి ఆమని ఆటోమొబైల్స్ వద్ద హైవే బైపాస్ రోడ్డు సెంటర్ లో శనివారం రోడ్డు ప్రమాదం జరిగింది. మోటార్ సైకిల్ పై వెళుతున్న భార్యాభర్తలను మినీ వ్యాన్ ఢీకొట్టింది. రోడ్డు దాటుతుండగా ఈ ప్రమాదం సంభవించింది. దాంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. గాయాల పాలైన వీరు ఉప్పలగుప్తం మండల, గొల్లవిల్లి వాసులుగా గుర్తించారు. గాయాల పాలైన వారు మురమళ్ళ దొరయ్య, మురమళ్ళ మాణిక్యంగా గుర్తించారు. హైవే బై పాస్ రోడ్ ఏర్పడినప్పటినుండి ఇదే సెంటర్ వద్ద వాహన ప్రమాదాలు తరుచు జరుగుతున్నా సంబంధిత అధికారులు స్పందించక పోవడం శోచనీయం.



# దళితుడా...పోరాటమే నీ ఆయుధం

- భూమి లేని ప్రతి ఒక్క ఎస్సీ ఎస్టీ బీసి ,మైనార్టీ వర్గాల వారిని గుర్తించి ప్రభుత్వము దృష్టికి తీసుకొని వెళ్లి
- ప్రతి ఒక్కరికి 2 ఎకరాలు ఉచిత భూ పంపిణీ ద్వారా పంపిణీకి కృషి చేస్తాము





**కాశినాయన జులై 05 ( నవభూమి)** అగ్రకులాలఆధిపత్యంలో మగ్గిపోతున్న ఓ దళితుడా వాటినుండి విముక్తి పొందాలంటేపోరాటమే నీఆయుధం కావాలని దళిత గిరిజన జేఏసీ బద్వే లు డివిజన్ అధ్యక్షుడు ముత్యాల ప్రసాదరావు, ప్రధానకార్యదర్శి గుడిమే బాలస్వామి, ఎస్సి ఎస్టీ రాయల సీమ అధ్యక్షుడు, మానవ హక్కుల సంఘంనేత జెవిరమణ,సి .ఓబయ్య ఎంఈఎఫ్ జిల్లానాయకులుఈశ్వర య్య,సీ పీఐ మండల కార్యదర్శి రవి కుమార్, సునీల్ కుమార్ లు పేర్కొ న్నారు. పోరుమామిళ్ల పట్టణంలోని అంబేద్కర్ భవనంలో శనివారం దళిత గిరిజ న జేఏసీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ బద్వేలు నియోజకవ ర్గంలో ఎస్సి రిజర్వుడు అయి 25 సంవత్సరాలు అవిడుతున్నా నేటికి గెలిచిన ఎమ్మెల్యేలు అగ్రకులాల పార్టీలకు అమ్ముడుపోయి బానిసలుగా మారిపోయారని, వారికి దళితులంటే ఎవరు, వారి అభివృ ద్ధి ఎలావుందీ అనేది ఇప్పటికి తెలి యదన్నారు. వీరికి రాజకీయం తప్ప అభివృద్ధి అనేది తెలియదన్నారు. దీంతో ఓసి ల పెత్తనం పెరిగిపోయి దళితులపై వివక్ష చూపుతూ నిరా దరణకు గురిచేస్తున్నారన్నారు. వివి ధ కార్పొరేషన్లలో లోన్లు దళితుల పేర్లతో ఉంటాయి అనుభవించేది అగ్రకులాలవారన్నారు. దీనికి కార ణం మనలో ఐక్యత లేకపోవడం వలన మనం ప్రతి రోజు అణగద్రొక్క బడుతున్నామన్నారు. దళితులు ఎస్సి,ఎస్టీ,బిసి,మైనారిటీ వర్గాలకు ఎక్కడ అన్యాయం జరిగినా,సమ స్యలు వచ్చినా,భూముల ఆక్రమణ, ఎస్సిఎస్టీ అట్రాసిటీ కేసులను నీరు గార్చే ప్రయత్నం చేసినా ఎసమస్య వచ్చినా జేఏసీ దృష్టికి తెస్తే వారికి ఎల్లవేళలా ముందుండి పరిష్కారా నికి కృషి చేస్తామన్నారు. పోరుమా మిళ్ల, కలసపాడు, కాశినాయన, బి.కోడూరు మండలాల్లో భూసమ స్యలు మితిమీరి పోతున్నాయన్నా రు. ఒక్క కాశినాయన మండలంలో స్థానికుల కు ఒక్క సెంటు భూమి దక్కడం లేదని ఎక్కడినుండి వచ్చి న స్థానికేతరులకు వందల ఎకరాల భూములుదక్కుతున్నాయన్నారు.కలసపాడు మండలం చెన్నుపల్లి దళితులకు చెందిన భూములను 13 సంవత్సరాల నుండి సర్వేచేయ మని దరకాస్తులుచేసినా ఇంతవరకు పరిష్కారం కాలేదన్నారు.దీనికిప్రధా న కారణం ఇప్పుడున్న ఆర్.ఐ సింధూజా, తహశీల్దార్ లే అన్నారు. వీరిని ఇక్కడి పంపితే గాని వారి సమస్య పరిష్కారం కాదన్నారు.వీరి పై ఎస్సి జాతీయ కమీషన్ కు పిర్యా దుచేస్తామన్నారు. బొప్పాపురం లో దళితుడైన తొగురు దానం కు చెంది న భూమిని సిద్ధమూర్తి గురివిరెడ్డి కి తహశీల్దార్ దైవాధీనం, విఆర్వో నాగే శ్వరరావు లు కట్టబెట్టి అన్యాయం చేశారన్నారు. రెవెన్యూ, పోలీసు అధికారులు దళితులు అంటేచులక న భావంతో ఉన్నారని, వారుఏసమ స్యలు తెచ్చినా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నా రు. మనందరం జేఏసీ ఆధ్వర్యంలో పోరాటానికి నాంది పలికి మన భూములు,హక్కులు సాదించుకుం దామన్నారు.దళితులని దగాకు గురి చేస్తుంటే అందుకుకొన్నిసంఘా లు వెనుక నుండి నడిపిస్తున్నాయ న్నారు. ఏసమస్య అయిన జేఏసీ ఆధ్వర్యంలో పరిష్కారం చేస్తామని, ఒక్కరు మాత్రం జెఏసి ని అడ్డం పెట్టుకొని వెళ్ళితే వారిని బహిష్కరి స్తామన్నారు.అట్రాసిటీ కేసుల్లో మన వంతు కృషి చేద్దామన్నారు.కాశినా యన మండలంలో పెరిగిపోతున్న భూదందా సంచలనం సృష్టిస్తోంద న్నారు.వాటికి అడ్డుకట్ట వేసేందుకు త్వరలో పోరాటాన్ని సాగిస్తామన్నా రు.కోల్పోయిన హక్కుల సాధన కోసం జేఏసీ మొదటి నాంది పలు కుతుందన్నారు.ఈకార్యక్రమంలో జేఏసీ నాయకులుఎన్.నారాయణ, టీడీపీ ఎసి సెల్ జిల్లా అధ్యక్షుడు బండి ఓబులేసు,దళితవేదిక నాయ కులు బింగి ఓబులేసు, జయరాజు, లక్ష్మీ,ముత్యాలచెంద్రాయుడు, రాజు,దళిత నాయకులు తదిత రులు పాల్గొన్నారు

# జులై 9న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

### ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు కరిముల్లా శామ్యూల్



**బాపట్ల - నవభూమి :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేస్తున్న కార్మిక ద్రోహన్ని తిప్పి కొట్టి, లేబర్ కోడ్స్ ను పెంచిన పది గంటల పని విధానం కార్మిక హక్కులుపి హరించే విధంగా ఉన్నాయని రక్షించుకునేందుకు జూల్కై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఎఐటియుసి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు షేక్ కరిముల్లా, బత్తుల శామ్యూల్ పిలుపు నిచ్చారు. శనివారం కర్లపాలెం పెద్దింటమ్మ ఆలయ ఆవరణలో ఏఐటియుసి అనుబంధ కార్మికుల ఉమ్మడి కార్యచరణ సమావేశంలో వారు మాట్లాడుతూ కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చే విధంగా బిజెపి మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలలో మార్పులు చేసిందని ఆ మార్పులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల పోరాడి సాధించిన 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా పెట్టుబడి దారులకు అనుకూలంగా మార్చారని పేర్కొన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 8 గంటల పనిని 12 గంటలకు పెంచటం రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది గంటలను 10 గంటలకు పెంచడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస వేతనాలు పెంచాలని కార్మికులు స్కీం వర్కర్లు కోరుతూ ఉంటే పెంచకపోగా కార్మికుల పని గంటలు పెంచడంతో, వేతనాలు తగ్గిపోయాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 15 సంవత్సరాలుగా 74 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ లోని కార్మికులకు వేతనాలు సవరించలేదని, కార్మిక సంక్షేమ బోర్డుకు చైర్మన్, కమిటీ సభ్యులను నియమించలేదని పేర్కొన్నారు. పని గంటలు 8 గంటలను 10 గంటలకు పెంచటం మహిళా కార్మికులతో రాత్రి వేళల్లో సైతం పని చేయించుకునే విధంగా మార్పు చేయటం,ఓవర్ టైంను పెంచటం వంటి మార్పులను కార్మిక చట్టాలలో మార్పులు చేసిందని విమర్శించారు.ఇప్పటికే మహిళలపై లైంగిక వేధింపులు,హత్యలు,అత్యాచారాలు జరుగుతున్నాయని, అలాంటిది రాత్రిపూట పనులు చేయిస్తే మహిళలకు రక్షణ ఎలా ఉంటుందని ప్రశ్నించారు.ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భవన నిర్మాణ సంక్షేమ మండల బోర్డును పునరుద్ధరిస్తామని నమ్మబలికి కార్మిక అనుకూల విధానాలు తెస్తామని చెప్పి ఇప్పుడు పెట్టుబడిదారులకు అనుకూల విధనాలు అనుసరిస్తున్నారని విమర్శించారు.కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు షేక్ జిలాని,ఉపాధ్యక్షులు శవనం కోటిరెడ్డి,అక్కల నాగిరెడ్డి,సింహాద్రి,శివయ్య,షేక్ బాబుల్,షేక్ ఖాసిం,శవనం కోటిరెడ్డి,గాలి దావీదు,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

### దేశంలో ఎక్కడా లేని సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం

# రాష్ట్రంలో అమలు చేస్తోంది

**బాపట్ల - నవభూమి :**దేశంలో ఎక్కడా లేని సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తోందని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు.?కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని బాపట్ల పట్టణం 33వ వార్డులో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు తో కలసి ఇంటింటికీ వెళ్లి గత ఏడాది కాలంలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, పెట్టుబడులు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకుని, ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, కరపత్రాలను ప్రజలకు అందించారు. ప్రతి కుటుంబాన్ని కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని,వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని వార్డు నాయకులకు, అధికారులకు సూచించారు. అభివృద్ధిని ప్రతి ఇంటికి చేరవేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు గురించి ఆలోచించే నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గత సంవత్సర కాలంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. అవి ప్రజలకు ఏ విధంగా అందుతున్నాయో తెలుసుకునేందుకే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమన్నారు. నిరుపేదల ఆకలి తీర్చడానికి బాపట్ల పట్టణంలో అన్నాక్యాంటీన్ ఏర్పాటుచేయడం జరిగింది. సీఎం సహాయనిధి ద్వారా ఇప్పటి వరకు బాపట్ల నియోజకవర్గంలో 254 మంది అర్హులైన లబ్ధిదారులకు రూ. 2కోట్ల 45 లక్షల 54వేల 150లు వైద్య ఖర్చులనిమిత్తం అందజేశామని తెలిపారు. గత ప్రభుత్వం ప్రజలకు అందించాల్సినటువంటి వైద్యంలో నిర్లక్ష్యం వహించగా కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత బాపట్లలోని ప్రభుత్వ ఆస్పత్రిలో అన్ని విభాగాలకు సంబంధించిన నిపుణులైన వైద్యులను నియమించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ప్రస్తుతం ఉన్న 100 పడకల ఆస్పత్రి నుంచి 300 పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. బాపట్ల మున్సిపాలిటీలో రూ. 45లక్షలతో సెంట్రల్ డివైడర్ సుందరీకరణ పనులు చేపట్టామన్నారు.బాపట్ల మున్సిపల్ పరిధిలో రూ. 25లక్షలతో 5 పార్కులు సుందరీకరణ పనులు చేపట్టడం జరిగిందన్నారు.బాపట్ల మున్సిపాలిటీలో రూ. 80లక్షలతో రోడ్లు, డ్రెయిన్లు మరమ్మత్తులు చేపట్టడం బాపట్ల మున్సిపల్ హైస్కూలు నందు రూ. 1కోటి 40లక్షలతో నూతన భవన నిర్మాణ పనులు పూర్తిచేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తోందని రెండు మూడు నెలలలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు చేపట్టారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో సూపర్ సిక్స్ పథకాలు అన్ని ప్రజలకు అందే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి ,బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సాంబి రెడ్డి, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాశ్ నారాయణ, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, వార్డు ప్రెసిడెంట్ ఐనంపూడి షాలెం రాజు క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్ ఛార్జ్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# నియోజవర్గాన్ని సుందరంగా అభివృద్ధి చేస్తా: ఎమ్మెల్యే ఆనందరావు



**ఉప్పలగుప్తం (నవభూమి)** సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఏడాది సుపరిపాలన గురించి ఉప్పలగుప్తం మండలం, చల్లపల్లి గ్రామంలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించిన గౌరవ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు గారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు పెచ్చెట్టి బాబు, మాజీ %ఓజ్ూఎ% దేశంశెట్టి లక్ష్మీనారాయణ,నిమ్మకాయ చెల్లయ్య నాయుడు, గోలకోటి చిన్న, బూసి బుచ్చయ్య దొర, పండు వెంకటేశ్వరరావు, దంగేటి బాబులు, పోలిసెటి ఉమ, పోలిశెట్టి శివాజీ సుంకర రాంబాబు, నిమ్మకాయల పెరయనాయుడు, కొల్లు రాంబాబు, కొల్లు శ్రీను, పోలిశెట్టి కిట్టయ్య, కొల్లు పెద్దిరాజు, పెమ్మిరెడ్డి సత్యనారాయణ,రొక్కల సందీప్, బుంగ పండు, కుంపట్ల వెంకన్న బాబు, జనిపెల్ల నాగరాజు, సాక హరిబాబు బడుగు అర్జునరావు, గోలకోటి భీమశంకర బూసి సోమన, జంగా శ్రీనివాసరావు మరియు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# యాజలి ఎఫ్‌టీఓ ఆధ్వర్యంలో ఆగ్రో కెమికల్ కంపెనీస్ మేళా



**బాపట్ల - నవభూమి :** కర్లపాలెం మండలంలోని యాజలి గ్రామంలో రైతుల కోసం ఎఫ్ పి ఓ ఆధ్వర్యంలో ఆగ్రో కెమికల్ కంపెనీస్ మేళ శనివారం నిర్వహించారు. ఈ ఎఫ్ టి ఓ ఆర్గో కెమికల్స్ మేళ నిర్వహించిన మేళాలో నార్మల్ ఆగ్రో ఇండియా కంపెనీ వారు రైతులకు అందుబాటు ధరలలో కొత్త రకం మందులను రైతులకు అందుబాటులోకి తీసుకురావటం జరిగింది.. ట్రైఫోటాప్ అనే తెగులు మందు వరి మిరప మినుము పత్తి పెసర వంటి పంటలలో తెగులను అరికట్టడంలో దీర్ఘకాలికంగా పనిచేస్తుందన్నారు. అలాగే మౌంటెన్ అనే పురుగుమందు వరి పంటలో వచ్చే సుడిదోమ, గుడ్డు, పిల్ల మీద పని చేసే సరికొత్త ఉత్పాదన అన్నారు.యాజలి ఎఫ్ టీ ఓ ఆధ్వర్యంలో జరిగిన ఆగ్రో కెమికల్ మేలాకు యాజల గ్రామం నుండి విశేష స్పందన లభించిందన్నారు. ఈ మేళాకు విచ్చేసిన రైతులతో సేల్స్ టీస్ ఎం.శ్రీమన్నారాయణ మాట్లాడుతూ ఈ రాబోయే ఖరీఫ్ కాలంలో రైతులు పండించే పంటలకు వచ్చే సస్యరక్షణ తెగుళ్లను నివారించడానికి మౌంటెనా అనే పురుగుమందులను గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల 30 గ్రామాల రైతులు సోదరులు పాల్గొన్నారు.

# మాజీ సైనికుడు చలికొండ వెంకట కృష్ణారావు సతీమణి కృష్ణాదేవి నివాళులు అర్పించిన తాండ్ర సాంబశివరావు





**బాపట్ల - నవభూమి :** మాజీ సైనికుడు చలికొండ వెంకట కృష్ణారావు సతీమణి కృష్ణాదేవి ఆత్మకు శాంతి చేకూరాలని రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు మాజీ సైనికులుతో కలసి ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళలర్పించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ ట్రెజరర్ పువ్వాడ యల్లమంద,జాయింట్ సెక్రటరీ పీతా సారధి,రాష్ట్ర కమిటి గౌరవ సలహాదారులు సుంకర శేషగిరిరావు,బాపట్ల జిల్లా అసోసియేషన్ ట్రెజరర్ షేక్ నిజాముద్దీన్,సీనియర్ మాజీ సైనికులు ఏమినేని తిరుపతిరావు,తోట దుర్గా రావు,బక్కా రామకృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

# వేగేసిన నరేంద్ర వర్మను మర్యాద పూర్వకంగా కలిసిన రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల సభ్యులు

**బాపట్ల - నవభూమి :** ఈనెల 11వ తేదీ అనగా శుక్రవారం సాయంత్రం 8.00 గంటలకు రోటరీ క్లబ్ అఫ్ బాపట్ల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల గౌరవ సభ్యులు, బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ గారిని పాల్గొనవలసిందిగా ఆహ్వానించడానికి ఈరోజు ఉదయం రోటరీ క్లబ్ అఫ్ బాపట్ల నూతన అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్, సీనియర్ సభ్యులు జిట్టా శ్రీనివాసరావు, బూర్లె రామ సుబ్బారావు, మోరిశెట్టి సుధీర్ కుమార్ ఈరోజు ఉదయం శాసన సభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ నివాసంలో వారిని కలిసి ఆహ్వానించడమైనది.





# కర్ణాటక ఓపెన్‌చెస్‌ఛాంపియన్‌షిప్ విజేత అక్షయసత్తి జాతీయ స్థాయికి ఎంపిక పట్ల

**అమలాపురం. జూలై5.( నవభూమి ప్రతినిధి)** కర్ణాటకలో అటామిక్ ఎనర్జీ సెంట్రల్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్న సత్తి అక్షయ కర్ణాటక ఓపెన్ చెస్ ఛాంపియన్‌షిప్ లో మొదటి స్థానం గెలిచింది.చదువుతో పాటు చెస్ క్రీడలోనూ తన ప్రతిభను చాటిన అక్షయ చరిత్ర సృష్టించారు. కర్ణాటక ఓపెన్ చెస్ ఛాంపియన్‌షిప్‌ను గెలిచిన తొలి మహిళగా నిలిచిన ఆమె రాష్ట్ర క్రీడా చరిత్రలో ఓ అద్భుతమైన పుటను లిఖించారు.ప్రస్తుతం అక్షయ తల్లి తండ్రులు వృత్తి రీత్యా కర్ణాటకలో స్థిరపడినప్పటికీ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అమలాపురం మండలం సవరప్పాలెం గ్రామానికిచెందినవారు వారి బందువులు అంతా కోనసీమలో ఇక్కడే నివాసం వున్నారు. ఈ గౌరవప్రదమైన విజయాన్ని చూసి ఈ గ్రామస్తులు ఆనందోత్సాహాలతో గర్వంగా అభినందనలు తెలుపారు. ఈ ఊరి అమ్మాయి దేశ స్థాయిలో వెలుగొందుడం ఈ స్థాయిలో అర్హత సాధించిన సత్తి అక్షయ కి కుటుంబ సభ్యులు మరియు విద్యాబుద్ధులు బోధించిన గురువులు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేశారు, ఆమె జాతీయ స్థాయిలో ఆడే ప్రతీ మ్యాచ్‌లో విజయపథంలో ముందుకు సాగాలని అక్షయ తాతయ్య సత్తి ప్రసాద్, నానమ్మ వరలక్ష్మి, అమ్మమ్మ తాతయ్య చింతపల్లి సత్తిబాబు, లక్ష్మి, కుటుంబ సభ్యులు ఆశీర్వచనలు ఇస్తూ ఆనందోత్సవాలు వ్యక్తం చేశారు .

# అనారోగ్యంతో ఉన్న వ్యక్తికి ఆర్థిక సహాయం అందజేత



**బాపట్ల – నవభూమి :** అనారోగ్యంతో బాధపడుతూ కుటుంబ పోషణకు కూడా ఇబ్బందులకు గురైనా బాధితులను ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ద్వారా ఆదుకోవడంతో పాటు వారికి ధైర్యాన్ని కల్పించే విధంగా భరోసా ఇస్తున్నామని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు బుర్ల సురేష్ అన్నారు.శనివారం పట్టణంలోని 33వ వార్డు అరవ కాలనీకి చెందిన దువ్వ శ్యామ్యూల్ పక్షవాతంతో బాధపడుతున్న కారణంగా ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి మాట్లాడుతూ అరవ కాలినికి చెందిన శ్యామ్యూల్ లారీ డ్రైవర్‌గా జీవనం సాగిస్తు కుటుంబన్ని పోషించుకుంటున్న తరుణంలో పక్షవాతం రావడంతో వైద్యం చేయించుకోవడానికి కూడా ఆర్థిక పరిస్థితి లేదన్నారు.కుటుంబ పోషణకు ఇబ్బందిగా ఉండడంతో కుటుంబ సభ్యులు కూడా వదిలి వెళ్ళిపోవడంతో ఒంటరిగా ఉంటున్న శ్యామ్యూల్ ఆర్థిక పరిస్థితి మరింత క్షీణించిపోవడంతో క్షతగాత్రుడికి మా సభ్యుల సహాయ సహకారాలతో రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశామన్నారు.మరి కొంతమంది దాతలు ముందుకు వచ్చి బాధితుడికి ఆర్థిక సహాయం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శి బత్తుల యజ్ఞ సురేష్,కోశాధికారి జోగి సువర్ణ,మద్దిబోయిన గోపి, బండ్రెడ్డి అంకమ్మరావు,నరాలశెట్టి నాగరాజు,మచ్చ కృష్ణారెడ్డి,భీమా కోటేశ్వరరావు,షేక్ సుభాని,ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

# వేగేసిన నరేంద్ర వర్మకు ఘన స్వాగతం పలుకుతున్న బావ, బావమరిది జిట్టా,యెలిశెట్టి



**బాపట్ల – నవభూమి :** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి బాపట్ల 33 వ వార్డుకు విచ్చేసిన బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ రాజుకి ఘన స్వాగతం పలుకుతున్న తెలుగుదేశం పార్టీ నాయకులు జిట్టా శ్రీనివాసరావు, యెలిశెట్టి మాధవ రావు (మధు) అనంతరం 33 వార్డులో బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ రాజు పర్యటించి ఇంటింటి ప్రచార కార్యక్రమం అనంతరం వార్డు సభలో పాల్గొని ప్రసంగించడం జరిగింది.. కార్యక్రమం అనంతరం బూత్ కన్వీనర్, వార్డు ప్రెసిడెంట్ సెక్రటరీలకు కృతజ్ఞతలు తెలియజేసి ఘనంగా సన్మానించడం జరిగింది ఈకార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గం పరిశీలకులు బొంతు సాంబిరెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాశ్ నారాయణ, బాపట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాస్ రెడ్డి, బాపట్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, కూచిపూడి ఝాన్సీ రాణి, పల్లెం జీవన్ సరోజినీ, సీనియర్ నాయకులు మందపాటి ఆంద్రేయ, షాలేహన్ రాజు, జి గిరిజారాణి, శీలం శ్రీనివాస్ కుమార్, భోగి రెడ్డి రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి:ఎమ్మెల్యే

**మాడుగుల జులై 6 నవభూమి** నియోజకవర్గ కేంద్రం మాడుగుల లో స్థానిక డిగ్రీ కళాశాలలో శనివారం సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి నియోజక వర్గం ఎమ్మెల్యే బండారు సత్య నారాయణ మూర్తి పాల్గొన్నారు.డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి వి ఎస్ ఎస్ శాస్త్రి , వైస్ ప్రిన్సిపాల్ కాలేజీ సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు.ఎమ్మెల్యే కళాశాల విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన కళాశాల ఫీజు రీయంబర్స్మెంట్ చెక్కులు ప్రతి విద్యార్థికి పంపిణీ చేశారు.డిగ్రీ కళాశాల తాత్కాలిక భవనం కొరకు పది లక్షల రూపాయలు జిల్లా అభివృద్ధి నిధుల నుండి కలెక్టర్ ద్వారా మంజూరు చేయించి స్వయంగా ఆ చెక్కును కళాశాల ప్రిన్సిపాల్ కి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనకాపల్లి ఎంపీ సిఎం రమేష్ నిధుల నుండి కోటి రూపాయలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల పక్కా భవనం కోసం కేటాయించినట్లు ఎమ్మెల్యే విద్యార్థుల హర్ష ద్వానాల మధ్య ప్రకటించారు. విద్యార్థులు ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలకు గురికాకుండా సెల్ఫోన్ వినియోగాన్ని అదుపులో ఉంచుకోవాలని, డ్రగ్స్ మాఫియా బారిన పడకుండా సురక్షితంగా ఉండాలని విద్యార్థుల కు సూచించారు.అనంతరం రెండు లక్షలు రిలయన్స్ స్కాలర్షిప్ మరియు సంతూర్ స్కాలర్షిప్ పొందిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు.ఈ సమావేశాన్ని కళాశాల ప్రిన్సిపాల్ , వైస్ ప్రిన్సిపల్ , మరియు టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాప్ మరియు అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పల రాజు, పుప్పాల రమేష్ , టీడీపీ పట్టణ అధ్యక్షులు రంజిత్ వర్మ , కాశి బాబు , ఇతర స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ అనుమతుల ప్రక్రియ

# మరింత వేగవంతంగా చేపట్టాలి

**జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**



**అనంతపురం, జులై 05 నవభూమి** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో శనివారం అహుడా పరిధిలోని అనంతపురము రూరల్ మరియు బుక్కరాయసముద్రం మండల పంచాయితీ కార్యదర్శులు, ఈఓపిఆర్డీలు, డిఎల్పిఓలతో పంచాయితీల పరిధిలో ఆన్ లైన్ విధానంలో భవన నిర్మాణ అనుమతులు మరియు అనధికారిక లే అవుట్లపై చర్యలు అనే అంశముపై జాయింట్ కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. అహుడా పరిధిలోని గ్రామ పంచాయితీలలో భవన నిర్మాణ అనుమతుల ప్రక్రియ మరింత పారదర్శకంగా, వేగవంతంగా చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం యు డి ఏ ల సహకారముతో ఆధునిక టెక్నాలజీ ఆధారంగా జూలై 2023 నుండి ఆన్లైన్ సర్వీసు ప్రవేశపెట్టిందన్నారు. అన్ని గ్రామ పంచాయితీలలో ఆన్ లైన్ వ్యవస్థ ఉన్నప్పటికీ కొందరు పంచాయతీ కార్యదర్శులు, ఇప్పటికీ ఆఫ్ లైన్ ద్వారా అనుమతులు జారీ చేస్తున్నారని, అవి చట్టరీత్యా నేరమని అటువంటి అనుమతులు చెల్లవని తెలియజేశారు.అహుడా పరిధిలోని గ్రామ పంచాయతీలలో అన్ని అనుమతులు ఆన్ లైన్ లో మాత్రమే జారీచేయాలని, అందుకు సంబంధించి పంచాయతీ కార్యదర్శులు ఏవైనా ఇబ్బందులు ఎదుర్కొంటే అహుడా వారికి తెలియజేయాలన్నారు. దీనికి స్పందిస్తూ కొందరు పంచాయతీ కార్యదర్శులు ఐ ఆర్ ఎస్ 2020 స్కీమ్ నందు అప్రూవ్ కాబడిన ఐపీ ఎల్ పిలే అవుట్లలోని ప్లాట్లలో భవన నిర్మాణ అనుమతులు పొందడం ఇబ్బందికరంగా వుందని, దీనిని వెంటనే పరిష్కరించాలని వైస్ చైర్పర్సన్ ని కోరారు. అలాగే ఎల్ ఆర్ ఎస్ 2020 స్కీమ్ లో రెగ్యులరైజ్ అవ్వడానికి ఆస్కారము వుండి, ఆ అవకాశాన్ని వుపయోగించలేక పోయిన లేఅవుట్లలోని ప్లాట్లలో భవన నిర్మాణ అనుమతులకు సంబంధించి ఏదైనా పరిష్కారము చూపాలన్నారు.పై విషయంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ ఆర్ ఎస్ 2020 స్కీమ్ లో అప్రూవ్ కాబడిన ఐ పీ ఎల్ పిలే అవుట్లలోని ప్లాట్లలో భవన నిర్మాణ అనుమతులు పొందేవిధంగా వచ్చేవారంలో ఆన్ లైన్ వ్యవస్థను అప్ డేట్ చేస్తామని తెలియజేశారు. అలాగే ఎల్ ఆర్ ఎస్2020 స్కీమ్ లో రెగ్యులరైజ్ అవ్వడానికి ఆస్కారము వున్న (31-08-2019 కి ముందు ప్లాట్ గా రిజిస్టర్ కాబడిన స్థలాలు) స్థలాలలో ప్రభుత్వం నిర్దేశించిన ఎల్ ఆర్ ఎస్ చార్జీలు కంపౌండింగు చార్జీలు విధించి అనుమతులు జారీచేయుటకు మరియు గ్రామపంచాయతీల ఆర్థిక పరిస్థితి మెరుగు పరచు నిమిత్తము అతి త్వరలో చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.వైస్-చైర్పర్సన్ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ.యం.యస్.నెం.03 తేది:09-01-2025 ద్వారా ఆంధ్ర ప్రదేశ్ భూ అభివృద్ధి (లేఔట్, సబ్ డివిజన్) నిబంధనలు, 2017-సవరణలు జారీచేశారని తెలియజేశారు. అందులో భాగంగా గతములో నిర్దేశించిన 12 మీటర్లు (40 అడుగులు) కనీస లేఅవుట్ రోడ్డు వెడల్పు నిబంధనను సరళీకృతం చేస్తూ 9 మీటర్లు (30 అడుగులు) కు కుదించడమైనదన్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని అహుడాలో లెఔట్ అనుమతులు పొందవలెనని, పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలోని రియల్టర్లు మరియు భూ యజమానులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. మరియు లేఔట్ నిభందనలు సరళికృతం అయినప్పటికీ, అనధికారిక లేఅవుట్లు వేయుచూ ప్రజలను మభ్యపెడుతూ ప్రభుత్వ ఖజానాకు గండికొడుతున్న రియల్టర్లు మరియు భూ యజమానులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.లిఈ కార్యక్రమములో అహుడా సెక్రటరీ జి.రామక్రిష్ణారెడ్డి, ప్లానింగ్ ఆఫీసర్ కె.యం.డి.ఇషాక్ మరియు అహుడా ప్లానింగ్ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు, ఈఓపిఆర్డీలు, డిఎల్పిఓలు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి

# అద్భుతమైన స్పందన

- డోనేకల్ గ్రామంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కారం చేయడానికి ప్రత్యేక ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధం చేయాలి
- రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్
- ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం





**అనంతపురం, జులై 05 : నవభూమి బ్యూరో** సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమానికి అద్భుతమైన స్పందన వస్తోంది. శనివారం ఉరవకొండ నియోజకవర్గంలోని విడపనకల్ మండలం డోనేకల్ గ్రామంలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. ముందుగా మంత్రికి పెద్ద ఎత్తున గ్రామస్థులు, ప్రజలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ, కుటుంబంలో వారు పొందిన లబ్ధి వివరాలను ఆప్యాయంగా అడిగి సావధానంగా మంత్రి తెలుసుకున్నారు.లిఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల పరిధిలో మంత్రులు, ఎమ్మెల్యేలు పల్లెపల్లెలో ఇంటింటికి తిరుగుతూ ఉన్నారన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వస్తోందని, ఒక నమ్మకాన్ని కల్పిస్తోందని, గత ఐదేళ్లలో వారిలో ఉన్న భయం, అశాంతత పోయిందని, ఒక భరోసా, ప్రశాంతత వచ్చిందన్నారు. గతంలో మాకు వస్తున్న పథకాలు ఏమవుతున్నాయో అనే దాని నుంచి ప్రజలు నేరుగా వచ్చి మాకు సమస్యలు తెలిపే పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. డోనేకల్ గ్రామంలో తాగునీటి పైప్ లైన్ వేయలేదని, పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, 10, 15 రోజుల్లో సమస్యలు ఏ రకంగా పరిష్కారం చేయాలి, శాశ్వతంగా పరిష్కారం చేయడానికి ప్రత్యేక ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధం చేయాలన్నారు. అభివృద్ధిపై తాము దృష్టి పెట్టామని, సంక్షేమంలో గత ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి తేడాని గమనిస్తే.. గ్రామంలో గతంలో 220 మందికి అమ్మఒడి పడితే, తమ ప్రభుత్వంలో 430 మందికి తల్లికి వందనం పడుతోందని, సంక్షేమంలో రెట్టింపు ఇస్తున్నామన్నారు. పెన్షన్ గతంలో 250 పెంచితే తాము 1,000 రూపాయలు పెంచామని, అలాగే అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ఆర్థిక సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని, కేంద్ర ప్రభుత్వం ఏ రోజు విడుదల చేస్తుందో అప్పుడే విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఒకవైపు సంక్షేమాన్ని, మరోవైపు అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నామని, గత ఐదేళ్లలో గ్రామంలో రోడ్లని తవ్వి వదిలేశారని, తాము జాతీయ రహదారి అయిన అత్యవసరంగా తారురోడ్డుని వేయించామన్నారు. ఎక్కడ సమస్య ఉందో అక్కడ తమ ప్రభుత్వం ఉంటుందన్నారు. ఈరోజు గ్రామాల్లో తాము తిరుగుతుంటే చాలా సంతోషంగా ఉందని, ప్రజలు మాపై నమ్మకం చూపిస్తున్నారని, ప్రజల సమస్యల పరిష్కారం చూపించేందుకు ముందుకు వెళుతున్నామని, కష్టానికి ప్రతిఫలం కనిపిస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో ప్రశాంతంగా, ప్రజలకు స్వేచ్ఛని కల్పించే ప్రభుత్వం తమదన్నారు. ధాన్యం పండించే జిల్లాలైన గుంటూరు, తూర్పుగోదావరి, వెస్ట్ గోదావరి, కృష్ణ, నెల్లూరు, శ్రీకాకుళం వరకు ఉన్న జిల్లాల్లో నెలల పాటు గతంలో బకాయిలు చెల్లించలేదని, రైతుల నుంచి ధాన్యం తీసుకున్న 48 గంటలలోపు తాము పేమెంట్ ఇవ్వడం జరిగిందన్నారు. సీఎం ఆదేశాలతో రైతులు నష్టపోరాదని బర్లీ పొగాకును తాము కొంటున్నామని, మామిడి ధర పడిపోవడంతో అదనంగా డబ్బులు పెట్టి కొంటున్నామన్నారు. ఎక్కడ కష్టాలు, కన్నీళ్లు, బాధలు ఉన్నాయో అక్కడ తమ ప్రభుత్వం పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంటామన్నారు. ఇవాళ హంద్రీనీవాని 100 రోజుల్లో పూర్తి చేయాలని లక్ష్యం నిర్దేశించుకుని పూర్తి చేస్తున్నామని, ఆ తర్వాత పిల్ల కాలువలు కూడా పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పీ ఫోర్ ద్వారా బంగారు కుటుంబాలను

# గుర్తించండి:ఎమ్మెల్యే బండారు

**మాడుగుల జులై 6 నవభూమి :** మండల కేంద్రం మాడుగుల లో ప్రభుత్వ అతిథి గృహంలో శనివారం నియోజక వర్గం విజన్ యాక్షన్ ప్లాన్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మానసిక పుత్రిక పి 4 పథకం ద్వారా నిరుపేదలైన బంగారు కుటుంబాలను గుర్తించి చేయూత నివ్వాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. సాయం చేసే వారిని వ్యక్తులను గుర్తించి , పేదవారికి సహకరించాలని కోరారు.అలాగే ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈ సమావేశం ఏర్పాటు చేస్తామని , ప్రతి ఒక్కరు తగిన సమాచారం తో రావాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమం లో ఎంపీపీ వెంకట రాజారాం , ప్రభుత్వ అధికారులు స్థానిక నాయకులు



తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మంత్రి గొట్టిపాటి బాసట

**పదివేల సైకిళ్ళు ఉచిత పంపిణీకి ఏర్పాట్లు**

**నూరు శాతం పెంపునకు కృషి**

**గొట్టిపాటి సైకిళ్ల పంపిణీపై సర్వత్ర హర్షం**





**అద్దంకి, జూలై 5 (నవభూమి)** అద్దంకి నియోజకవర్గంలోని విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమం విద్యారంగానికి కొత్త ఉత్తేజాన్ని, విద్యార్థులు చదువుకు దూరం కాకుండా చూడాలన్న సంకల్పంతో ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చేపట్టిన ఈ భారీ కార్యక్రమం సర్వత్రా ప్రశంసలు అందుకుంటోంది.మొత్తంగా 10,000 సైకిళు ఉచితంగా పంపిణీ చేయాలనే లక్ష్యంతో మంత్రి ముందుకెళ్లగా, మొదటి విడతగా అద్దంకి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులకు 554 సైకిళ్లు పంపిణీ చేశారు. త్వరలోనే మరో 1,100 సైకిళ్లు మేదరమెట్ల జెడ్పీ పాఠశాల విద్యార్థులకు అందించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ, "పాఠశాలకు వెళ్లే దూరం వల్ల విద్యార్థులు తరచూ హాజరుకాకపోతున్నారు. ఈ సమస్య పరిష్కారానికి సైకిళ్లు అతి అవసరం. విద్యార్థులు, ముఖ్యంగా బాలికలు, సురక్షితంగా, సమయానికి పాఠశాలకు చేరేందుకు ఇది దోహదపడుతుంది," అని తెలిపారు.గ్రీవెన్స్ ద్వారా వచ్చిన విజ్ఞప్తిలపై స్పందించి, అవసరమైన విద్యార్థుల జాబితా సిద్ధం చేయించి, సీఎస్ఆర్ నిధుల సహాయంతో వెంటనే సైకిళ్లను అందించడం ఆయన సత్వర చర్యకు నిదర్శనం. ఈ కార్యక్రమం బాలికలే కాక, బాలురకు కూడా వర్తించడంతో అన్ని వర్గాల నుండి హర్షధ్వానాలు వెల్లువెత్తుతున్నాయి.హాజరు శాతంలో గణనీయమైన పెరుగుదల సైకిళ్ల అందుబాటుతో విద్యార్థులు పాఠశాలకు సమయానికి హాజరవుతుండటంతో హాజరు శాతం పెరిగిందని పాఠశాల అధికారులు తెలిపారు. తల్లిదండ్రులు కూడా ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెంచుకుంటున్నారని, పిల్లల భవిష్యత్‌పై ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.అద్దంకిలో విద్యా రంగాన్ని పటిష్టం చేసేందుకు మంత్రి గొట్టిపాటి చేస్తున్న కృషి పట్ల ప్రజలు అభినందనలు తెలియజేస్తున్నారు. అంతే వేగంతో అన్ని మండలాల్లో సైకిళ్ల పంపిణీ పూర్తవుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# వేగేసిన నరేంద్ర వర్మను మర్యాద పూర్వకంగా కలిసిన రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల సభ్యులు

**బాపట్ల – నవభూమి :** ఈనెల 11వ తేదీ అనగా శుక్రవారం సాయంత్రం 8.00 గంటలకు రోటరీ క్లబ్ అఫ్ బాపట్ల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల గౌరవ సభ్యులు, బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ గారిని పాల్గొనవలసిందిగా ఆహ్వానించడానికి ఈరోజు ఉదయం రోటరీ క్లబ్ అఫ్ బాపట్ల నూతన అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్, సీనియర్ సభ్యులు జిట్టా శ్రీనివాసరావు, బూర్లె రామ సుబ్బారావు, మోరీశెట్టి సుధీర్ కుమార్ ఈరోజు ఉదయం శాసన సభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ నివాసంలో వారిని కలిసి ఆహ్వానించడమైనది.

# డిగ్రీ కళాశాల నిర్మాణానికి కోటి రూపాయలు మంజూరు



**మాడుగుల జులై 6 నవభూమి :** మండల కేంద్రం మాడుగుల లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల పక్కా భవనాల నిర్మాణానికి అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ తన నిధుల నుంచి కోటి రూపాయలు మంజూరు చేసిన నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి శనివారం తెలిపారు. మాడుగుల లో జరిగిన సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ డిగ్రీ కాలేజీ నిర్మాణానికి కోటి రూపాయలు సిఎం రమేష్ మంజూరు చేసినట్లు ఆయన చెప్పారు.త్వరలోనే కళాశాల నిర్మానికి టెండర్ల ప్రక్రియను ప్రారంభిస్తామని , అలాగే కళాశాల తాత్కాలిక షెడ్ల నిర్మాణానికి 10 లక్షల రూపాయలు జిల్లా కలెక్టర్ మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు.

# నేడు అల్లంపాడులో సు పరిపాలన తొలి అడుగు కార్యక్రమం

**టిడిపి అభిమానులు కార్యకర్తలు భారీగా తరలి రండి**

**అల్లంపాడు సర్పంచ్ వీరారెడ్డి,టిడిపి సీనియర్ నాయకుడుగూడాల శ్రీనివాసులు, ఖాజా హుస్సేన్**



**మర్రిపాడు(నవభూమి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ధర్మదాయ దేవదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు అల్లం పాడు సర్పంచ్ వీరారెడ్డి, టిడిపి సీనియర్ నాయకుడు గూడాల శ్రీనివాసులు, షేక్ ఖాజా హుస్సేన్ ఆధ్వర్యంలో నేడు సు పరిపాలన తొలి అడుగు కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమానికి టిడిపి కార్యకర్తలు అభిమానులు భారీగా తరలివచ్చి ఒక కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు

# అమరావతికి మరో 20,494 ఎకరాలు

**అమరావతి-నవభూమి:** రాజధాని అమరావతిలో 20,494 ఎకరాలను భూసమీకరణ ప్రక్రియ ద్వారా తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. శనివారం ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన సీఆర్‌డీఏ 50వ అథారిటీ సమావేశంలో రాజధాని నిర్మాణానికి సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మొత్తం ఏడు అంశాలకు ఆమోదం తెలిపారు. పల్నాడు జిల్లా అమరావతి మండలంలోని వైకుంఠపురం, పెదమద్దూరు, యండ్రాయి, కార్లపూడిలేమల్లే, గుంటూరు జిల్లా తుళ్లూరు మండలంలోని వడ్డమాను, హరిశ్చంద్రపురం, పెదపరిమి గ్రామాల్లో భూసమీకరణ చేయాలని నిర్ణయించారు. మందడం, రాయపూడి, పిచుకులపాలెంలో ఫైనాన్స్, స్పోర్ట్స్ సిటీలోని దాదాపు 58 ఎకరాల్లో హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్, మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణానికి ఆర్ఎఫ్‌పీని ఆహ్వానించేందుకు అనుమతించారు. అలాగే అమరావతిలో నిర్మించే ఫైవ్‌స్టార్ హోటళ్లకు సమీపంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం కోసం సీఆర్‌డీఏ చేసిన ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. మందడంలో వివంతా, హిల్టన్ హోటల్స్, తుళ్లూరులో హయత్, లింగాయపాలెం నోవాటెల్ సమీపంలో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి రెండున్నర ఎకరాల చొప్పున కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు.



## ప్రతి ఒక్కరు మొక్కల నాటి జీవరాశి మనుగడకు తోడ్పడాలి:ఆర్డీవో మాధవి






**అమలాపురం. జూన్ 5:(నవభూమి ప్రతినిధి)** పర్యావరణ సమతుల్య తను జీవవైవిద్యాన్ని కాపాడటానికి నిర్వహించే ముఖ్యమైనవన మహోత్సవ కార్యక్ర మమని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి జీవరాశి మనుగడకు తోడ్పాటు అందించాలని ఆర్డీవో కే మాధవి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం వద్ద ఆది త్య విద్యార్థుల ద్వారా జూలై 1 నుండి 7 వరకు నిర్వహిస్తున్న వారోత్సవ వనమహోత్సవ ర్యాలీని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ వృక్షాలు ఆక్సిజ న్ విడుదల చేస్తూ, కార్బన్ డయాక్సైడ్ను తగ్గిస్తాయని. వాతావరణసమతుల్యతను కాపాడుతాయని భూసార పరిరక్షణ వృక్షాలు నేల కోతను తగ్గించి భూసారాన్ని పెంచుతాయన్నారు..వాతావరణ మార్పులు గ్లోబల్ వార్మింగ్ వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడంలో వృక్షాలు కీలక పాత్ర పోషిస్తాయ న్నారు.మొక్కలు నాట డం, వాటిని సంరక్షించడం పట్ల ప్రజల్లో అవగాహన పెంచడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నా రు. సాధారణంగా వన మహోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూలై మొదటి వారంలో నిర్వహిస్తారన్నారు. రుతుపవనాల ఆగమనాన్ని బట్టి మొక్కలు నాటడానికి అను కూలమైన సమయాన్ని ఎంచుకోవడం జరుగు తుందన్నారు ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి వివిధ ప్రభుత్వ శాఖలు సమన్వయం తో పనిచేయాలని సూచిం చారు. ఈ కార్య క్రమంలో ఆదిత్య పాఠశాల ప్రిన్సిపల్ రామప్రసాద్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

## బందెల కిరణ్ రాజ్ అన్న త్వరగా కోలుకొని ప్రజలకు ఎన్నో సేవలను చేయాలి

### చల్లా రామయ్య



**బాపట్ల - నవభూమి :** బందెల కిరణ్ రాజ్ అన్న త్వరగా కోలుకొని మంచి ఆరోగ్యంతో తిరిగివచ్చిన అనంతరం ప్రజలకు ఎన్నో సేవలను చేయాలని పరామర్శించిన చల్లా రామయ్య శనివారం విజయవాడలోని అస్యూర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర దివ్యాంగుల విభాగం అధ్యక్షులు బందెల కిరణ్ రాజ్ గారిని బాపట్ల జిల్లా వైయస్సార్సీపీ దివ్యాంగుల విభాగం అధ్యక్షులు , సంచారజాతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లా రామయ్య పరామర్శించిన అనంతరం ఆయనతో మాట్లాడుతూ దేవుడు దయవల్ల బందెల కిరణ్ రాజ్ గారికి శస్త్రచికిత్స బాగా జరగాలని , మంచ ఆరోగ్యంతో కోలుకొని మన ప్రియతమ మాజీ సిఎం వైయస్ జగనన్న పిలుపుమేరకు మనమందరం కలిసి రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల విభాగం ఆధ్వర్యంలో బందెల కిరణ్ రాజ్ అధ్యక్షతన దివ్యాంగుల సంక్షేమం అభివృద్ధి కోసం పాటుపడుతూ కృషిచేస్తామని ఈ కూటమి ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రజల కోసం గళమెత్తుతూ పనిచేసే నాయకులుగా మనం ఎదగాలని ఈ సందర్భంగా చల్లా రామయ్య కిరణ్ రాజ్ లు ఇరువురు సంభాషించుకున్నారు. ఈ కార్యక్రమంలో సంచారజాతుల నాయకులు శీలం శివగంగ తదితరులు పాల్గొన్నారు.

## మొహర్రం వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు

**మాడుగుల జులై 6 నవభూమి** మాడుగుల : మండల కేంద్రం మాడుగుల లో స్థానిక ముస్లిం పండగలో ముఖ్యమైన మొహరం పండుగ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి శనివారం ముస్లిం ఆస్థానం లో మొహరం వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం ఆయన శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు , మాడుగుల మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పల రాజు , టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు అద్దేపల్లి జగ్గారావు , మసీదు కమిటీ అధ్యక్షుడు షేక్ మస్తాన్ , కో ఆప్షన్ సభ్యురాలు షేక్ ఉన్నిషా తదితరులు పాల్గొన్నారు.



### ప్రభుత్వం అందించే పథకాల ప్రయోజనాలను లబ్ధిదారులుపుచ్చుకొని

## వారి స్థితిగతులను మెరుగుపరుచుకోవాలి







**బాపట్ల - నవభూమి :** ప్రభుత్వం అందించే వివిధ పథకాల ప్రయోజనాలను లబ్ధిదారులు అందిపుచ్చుకొని వారి స్థితిగతులను మెరుగుపరుచు కోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. శనివారం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో వివిధ పథకాల ద్వారా లబ్ధిదారులకు యంత్రాలు, చెక్కులు పంపిణీ చేశారు. ప్రజల జీవనోపాదులు మెరుగుపరచుకోవడానికి మెప్మా శాఖ ద్వారా చీరాల మండలంలో 2, బాపట్ల మండలంలో 2 లబ్ధిదారులకు ఎలక్ట్రికల్ ఆటోలను ముద్రా రుణం కింద జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి , బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అందజేశారు. ఒక్కొక్క యూనిట్ ఖరీదు 3 లక్షల 63 వేలు, ఈ వాహనాలను రాపిడో సంస్థతో అనుసంధానించడం ద్వారా లబ్ధిదారులకు 56 వేలు ప్రోత్సాహకం అందజేయబడుతుందని వారు తెలిపారు.జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా 646 మంది సభ్యులకు బ్యాంకు లింకేజీ పథకం ద్వారా, 3686 మందికి శ్రీనిధి పథకం ద్వారా, 384 మందికి లక్ పతి దిది ద్వారా, 14 మంది సభ్యులకు ఉన్నతి పథకం ద్వారా 53 కోట్ల 42 లక్షల రూపాయల చెక్కును , మెప్మా శాఖ ద్వారా 340 మంది స్వయం సహాయక గ్రూపు సభ్యులకు వివిధ బ్యాంకుల ద్వారా సూక్ష్మ చిన్న , మధ్య తరహా రుణం క్రింద 5 కోట్ల 20 లక్షల రూపాయల చెక్కులను జిల్లా కలెక్టర్ , బాపట్ల శాసనసభ్యులు లబ్ధిదారులకు అందజేశారు. జిల్లా కలెక్టర్ వద్ద గల డి ఎం ఎఫ్ నిధుల నుండి సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాలకు, సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలకు, గిరిజన పోస్ట్ మెట్రిక్ హాస్టల్ కు మొత్తం 68 యూనిట్లకు 8 సీసీ కెమెరాలు చొప్పున మొత్తం 544 కెమిరాలను ఒక కోటి 47 లక్షల రూపాయలు వెచ్చించి వారికి అందజేశారు. సాంఘిక సంక్షేమ వసతి గృహంలో ని 1227 మంది విద్యార్థులకు ఒక కోటి 18 లక్షలు, వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహంలోని 925 మంది విద్యార్థులకు 57 లక్షల 22 వేల రూపాయలు వెచ్చించి స్టడీ చైర్లు, పూరి మేకర్లు, బాండ్లీలు, ఆర్వో ప్లాంట్లు, వేడినీళ్ల గీజర్లు, టీవీలు, ఎయిర్ కూలర్ల ను జిల్లా కలెక్టర్ , బాపట్ల శాసనసభ్యులు వసతి గ్రహాలకు అందజేశారు. జిల్లాలోని 2200 మంది క్లాత్ మిత్ర, శానిటేషన్ కార్మికులకు డీఎంఎఫ్ నిధుల నుండి 47 లక్షలు వెచ్చించి 5 రకాల భద్రతా పరికరాలను ( బూట్లు, గ్లౌజులు, హెల్మెట్లు, మాస్కులు, ఏప్రాన్ ) జిల్లా కలెక్టర్, బాపట్ల శాసనసభ్యులు అందజేశారు.రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం కింద 3 గ్రూపులకు వ్యవసాయ డ్రోన్లు, ముగ్గురికి పవర్స్ ప్రేయర్లు, ఒకరికి బ్యాటరీస్ ప్రేయర్ ను జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి , బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ లబ్ధిదారులకు అందజేశారు. వ్యవసాయ డ్రోన్ల వినియోగంలో ఒక్కొక్క గ్రూపులో 5 గురు సభ్యులు ఉంటారని, ఒక యూనిట్ ఖరీదు 9 లక్షల 80 వేల రూపాయలు, అందులో గ్రూపుకు 80 శాతం సబ్సిడీ కింద 7 లక్షల 84 వేల రూపాయలు వస్తుందని, రుణం ఒక లక్ష 96 వేల రూపాయలని, అదేవిధంగా పవర్ స్ప్రేయర్లు, బ్యాటరీ స్ప్రేయర్లలో లబ్ధిదారులకు 80 శాతం సబ్సిడీ వస్తుందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు.ఈ కార్యక్రమంలో 5 గురు సభ్యులకు సిసిఆర్సి కార్డులు అందజేశారు. అలింకో, కాన్పూర్ వారి ద్వారా విభిన్న ప్రతిభావంతులలో ఇద్దరికీ మోటారు సైకిళ్ళు, ఒకరికి ట్రై సైకిల్, 4 గురికి వీల్ చైర్లు, ఇద్దరికీ వినికిడి యంత్రాలను( కుడి, ఎడమ ) జిల్లా కలెక్టర్ , బాపట్ల శాసనసభ్యులు అందజేశారు. మెప్మా శాఖ ద్వారా ప్రతి మండలంలో, ప్రతి వార్డులో సి ఎస్ సి కేంద్రాల ద్వారా డిజిటల్ సర్వేసుల నిర్వహణకు డిజిటల్ లక్ష్మి కార్యక్రమం ద్వారా మెప్మా శాఖ సిబ్బంది 56 మందికి బయోమెట్రిక్ యంత్రాలను, 30 మందికి ట్యాబ్ లను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు, పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు, ఎస్ సి సంక్షేమ శాఖ అధికారి రాజ్ దేబోరా, బి సి సంక్షేమ శాఖ అధికారి శివలీల, వ్యవసాయ శాఖ జెడి రామకృష్ణ, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి,సమగ్ర శిక్ష అభియాన్ జిల్లా ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ ఎం జ్యోస్న మరియు తదితరులు పాల్గొన్నారు.









### జీడీపీలో ప్రతిఏటా 15 శాతం వృద్ధి రేటు పెరిగేలా

## అధికారులు,ప్రజా ప్రతినిధులు సమష్టిగా పనిచేయాలి

**బాపట్ల - నవభూమి :** బాపట్ల జిల్లా జిడిపిలో ప్రతిఏటా 15శాతం వృద్ధిరేటు పెరిగేలా అధికారులు,ప్రజా ప్రతినిధులు సమష్టిగా కృషి చేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రి,సమాచార పౌర సంబంధాల,గృహ నిర్మాణశాఖల మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు.బాపట్ల జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ పై శనివారం స్థానిక కలెక్టరేట్లో సమీక్ష జరిగింది. జిల్లా ఇన్చార్జి మంత్రి వర్చువల్ విధానంలో హాజరయ్యారు.బాపట్ల జిల్లా అన్ని రంగాలలో వృద్ధి సాధించాలంటే అందుబాటులో ఉండే వనరులను సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జి మంత్రి చెప్పారు. అధికారులంతా సమగ్ర ప్రణాళిక రూపొందించుకుని చిత్తశుద్ధితో పని చేస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా అధికారులు ప్రణాళికలకు రూపొందించి ఛాలెంజ్ గా పనిచేయాలన్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుపుచ్చుకుని మూడు పంటల విధానం అమలు చేయాలన్నారు. ప్రస్తుతం బాపట్ల జిల్లా జిడిపిలో 20వ స్థానం లో నిలిచిందని, ప్రతి ఏటా వృద్ధిరేటు 15 శాతం లక్ష్యాలను నిర్దేశించుకుని ఆ దిశగా పనిచేయాలన్నారు. వ్యవసాయంలో రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం పూర్తిగా తగ్గించాలన్నారు. సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి, ఉద్యాన పంటలలో కొత్త రకాలను ప్రోత్సహించడంపై అధికారులు దృష్టి సారించాలన్నారు. పామాయిల్ సాగుపై రైతులు దృష్టి సాధించేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. భూమి, వాతావరణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని, వాటికి అనువుగా ఉండే పంటలను ప్రోత్సహిస్తూ విత్తనాలు పంపిణీ చేయాలన్నారు. తద్వారా ఉత్పత్తులు పెరిగితే ఆదాయం మెరుగుపడే అవకాశం ఉందన్నారు. బ్లాక్ బర్లీ పొగాకు రైతుల పరిస్థితి పునరావృతం గాకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్ళించాలన్నారు. ఆక్వా రంగంలోనూ లాభసాటి సాగు జరిగేలా రైతులకు సూచనలు ఇవ్వాలన్నారు. నీటి సంఘాలకు ఆక్వా సాగు కేటాయించి అంశాలపై ఆలోచనలు చేయాలన్నారు. బాపట్ల జిల్లాలో భారీ పరిశ్రమ స్థాపనకు పెట్టుబడిదారులను ఆహ్వానించాలన్నారు. ప్రతి ఇంటి నుంచి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను తయారు చేయడం లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. సమాజంలో డిమాండ్ కు తగినట్టుగా గొర్రెలు, మేకలు, కోళ్ల ఫారమ్ పెంచడానికి చర్యలు తీసుకోవాలన్నారు. చేతివృత్తులను ప్రోత్సహించడం, సూక్ష్మ, మధ్య, చిన్న తరహా పరిశ్రమల స్థాపనకు ఆర్థిక చేయూతనందించాలన్నారు. పర్యాటకంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన పలు సూచనలు చేశారు.ప్రజల తలసరి ఆదాయం పెంచడమే లక్ష్యంగా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో ప్రజల తలసరి ఆదాయం రూ.2.19 లక్షలు కాగా, ఏడాదికి 15 శాతం పెంచేలా ప్రణాళిక రూపొందించామన్నారు. 2028-29 సంవత్సరానికి జిల్లా తలసరి ఆదాయం రూ.5.42లక్షల సాధించేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. ప్రైమరీ సెక్టార్ లో జిడిపి వృద్ధి రూ.40,649 కోట్లు ఉందన్నారు. ప్రస్తుతం 58 శాతం వృద్ధి రేటు ఉండగా, ఏడాదికి 15శాతం పెంచుతూ ముందుకు వెళ్లేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. 2028-29 సంవత్సరానికి జిడిపి రూ.84 వేల కోట్లకు పెంచుతామన్నారు. ప్రైమరీ, సెకండరీ, సర్వీస్ సెంటర్లలో వృద్ధిరేటు పెరగడానికి సృజనాత్మకతతో అధికారులు పనిచేయాలని మార్గనిర్దేశం చేశారు. గడిచిన ఏడాదిలో బాపట్ల జిల్లాలో వస్తువుల అంతిమ ఉత్పత్తి విలువ రూ.20,163 కోట్లు కాగా, 2028-29 సంవత్సరానికి రూ.38,165 కోట్లు పెరగాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మాదిరిగా కే పి ఐ సి లక్ష్యంతో అధికారులు అడుగులు ముందుకు సాగాలన్నారు. వ్యవసాయం, ఉద్యానవన, ఆక్వా రంగాలతోపాటు పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేలా సమగ్ర ప్రణాళికలు రూపొందించామన్నారు. నియోజకవర్గ స్థాయిలో విజన్ యాక్షన్ ప్లాన్ రూపకల్పనకు రాష్ట్ర ప్రభుత్వ శ్రీకారం చుట్టిందన్నారు. ప్రతి నియోజకవర్గంలో శాసనసభ్యులు ప్రత్యేక కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమష్టి కృషితోనే వృద్ధి సాధ్యమని వివరించారు. పి4 కుటుంబాలకు మార్గదర్శిలను అనుసంధానించే ప్రక్రియ ఇప్పటికే 72శాతం పూర్తయిందని, మిగిలిన 28శాతం త్వరలో పూర్తి చేస్తామన్నారు. 15 ఎస్టీ కుటుంబాలను దత్తత తీసుకున్నట్లు వివరించారు. వారి అభ్యున్నతికి కృషిచేయాలన్నారు. అధికారులంతా మానవత్వంతో పనిచేస్తేనే మంచి ఫలితాలు లభిస్తాయని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ చెప్పారు. సుపరిపాలన తొలి అడుగులో పేదల ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకు వెళు తున్నామన్నారు. రెండు కుటుంబాలను దత్తత తీసుకొని వారి సామాజిక, ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ప్రజా ప్రభుత్వంలో నియోజకవర్గ స్థాయిలో కార్యాలయాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పి4 విధానంలో కొత్త వరవడికి రాష్ట్ర ప్రభుత్వం నాంది పలికిందన్నారు. విజన్ బాపట్ల ప్రణాళికకు చిత్తశుద్ధితో అధికారులు పనిచేయాలని వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు తెలిపారు. జిడిపి పెంచడమే లక్ష్యంతో అధికారులు పనిచేయాలన్నారు. అధికారుల సమష్టి కృషి అవసరమన్నారు. ఇతర జిల్లాలను పోటీగా తీసుకుని సమర్థంగా పనిచేయాలని సూచించారు. పి4 విధానంలో పేద కుటుంబాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళు తుందని చీరాల శాసనస సభ్యులు ఎం మాలకొండయ్య తెలిపారు. పి4 అమలులో బాపట్ల జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనలకు తగినట్టుగా జిల్లా కలెక్టర్ సమర్థంగా పని చేయడం, జిల్లాను ప్రథమ స్థానంలో నిలవడం అభినందనీయమన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యేలకు ప్రత్యేక కార్యాలయాలను ప్రభుత్వం ఏర్పాటు చేయడం సంతోష దాయకమన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఓ షాలేమ్ రాజు, జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తదితరులు పాల్గొన్నారు.



## వరదలను ఎదుర్కొనేందుకు యాక్షన్ ప్లాన్: ఆర్డిఓ మాధవి




**మామిడికుదురు. జూలై 5. నవభూమి.** గోదావరి వరదలను ఎదుర్కొనేందుకు యాక్షన్ ప్లాన్ రూపొందించాలని అమలాపురం ఆర్డీవో మాధవి అధికారులను ఆదేశించారు .మామిడికుదురు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం వివిధ శాఖల అధికారులతో గోదావరి వరదలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. మామిడి కుదురు మండల పరిధిలోని ఎనిమిది గ్రామాల వరద ప్రభావానికి గురవుతున్న అప్పనపల్లి. బి దొడ్డవరం. పెదపట్నం లంక. పెదపట్నం. పాశర్ల పూడి. పాశర్ల పూడి లంక. లూటుకుర్రు . ఆదుర్రు గ్రామాలకు వరద తాకిడి ఉంటుందన్నారు దీనిపై యాక్షన్ ప్లాన్ రూపొందించుకుని వరదలను ఎదుర్కొనే దిశగా సంసిద్ధం కావాలని ఆమె పేర్కొన్నారు ఈ సమావేశంలో తహసిల్దార్ సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో 45 కేసులు పరిష్కారం



**మాడుగుల జులై 6 నవభూమి:** మాడుగుల కోర్టు సముదాయం లో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో మాడుగుల కోర్టు సివిల్ జడ్జి ఎన్ లావణ్య ఆధ్వర్యం లో 45 కేసులు పరిష్కారం అయ్యాయి.ఈ కార్యక్రమం లో 8 క్రిమినల్ కేసులు పరిష్కరించి, ఇందులో 1, 75, 035 రూపాయలను పరిష్కరించారు.అలాగే 37 ఎక్సైజ్ కేసులను పరిష్కరించి , 1 ,75 రూపాయలను పరిష్కరించారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో వచ్చే నెలలో కొత్త రేషన్ కార్డులు




**ఉరవకొండ-నవభూమి:** ఆంధ్రప్రదేశ్‌లో స్మార్ట్ కార్డుల రూపంలో కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కోడ్‌తో వివరాలు ప్రత్యక్షమయ్యేలా పాత కార్డుల స్థానంలో కోటిన్నర అగ్రిలో పంపిణీ చేయనుంది. నేతల ఫోటోలు లేకుండా, ప్రభుత్వ అధికారిక చిహ్నం, లబ్దిదారు ఫోటో మాత్రమే ఉండేలా చర్యలు తీసుకుంటోంది. 1.46 కోట్ల పాత కార్డులతో పాటు కొత్తగా 2 లక్షల రేషన్ కార్డుదారులకు వచ్చే నెలలో వీటిని జారీ చేయనుంది.

## 10న మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాలు నిర్వహించాలి

### కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం జూలై 5:. (నవభూమి ప్రతినిధి)** రాష్ట్ర ప్రభుత్వం అత్యం త ప్రతిష్టాత్మకంగా ఈ నెల 10వ తేదీన మెగా పేరెంట్ టీచర్ సమావేశాలు నిర్వహించాలని ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అంబేద్కర్ కోనసీమజిల్లాలో ఉన్న అన్ని పాఠశాలలు జూని యర్ కళాశాలలో ప్రైవేట్ అనైడెడ్ కళాశాలలు పాఠశాలలు ప్రభుత్వ అనుబంధ విద్యాసంస్థలు అన్నింటి లో ఈ మెగా పేరెంట్ టీచర్ సమావేశాలు తప్పనిసరిగా నిర్వహిం చాలని విద్యాశాఖ అధికారులను ఆదేశిం చారు. కోనసీమ జిల్లాలో 2,150 పాఠశాలలు మరియు ఇతర విద్యా సంస్థలలో జూలై 10వ తేదీ గురువారం ఉదయం 9 గంటల నుండి మధ్యా హ్నం ఒంటిగంట వరకు 4 గంటలపాటు సమావేశం నిర్వహించాలని ఆదేశిం చారు. తల్లి దండ్రులు విద్యార్థులు అభ్యసన సామర్థ్యాలు మెరుగు పరచడం మరియు టీచర్లు తల్లిదండ్రులు భాగస్వామ్యంతో విద్యార్థుల యొక్క సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయడమే సమా వేశం ప్రధాన . ఉద్దేశమని విద్యార్థుల ప్రగతి మీద 90 నిమిషాల పాటు ప్రతి విద్యార్థి యొక్క తల్లిదండ్రులు సంబంధిత క్లాస్ టీచర్లతో చర్చించారని అలాగే సమావేశంలో అందరు ప్రజా ప్రతినిధులను దాత లను విద్యార్థులను తల్లి దండ్రులను భాగస్వా మ్యం చేయాలని. ప్రతి ఒక్క పాఠశాలకు విద్యాశాఖ నుండి కాకుండా వేరే శాఖల నుండి ఒకరిని పరిశీ లకులుగా నియమించాలని పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ సభ్యులందరినీ హెచ్ఎం వారి యొక్క లీఫ్ యాప్ లో నమోదు చేయాలని విద్యార్థులు తమ తల్లి పేరు మీద ఒక మొక్కను నాటే కార్యక్రమం గ్రీన్ పాస్పోర్ట్ పేరుతో చేప ట్టాలన్నారు దీనిలో భాగంగా ప్రతి విద్యార్థి లీఫ్ యాప్ నందు మూడు మొక్కలు ఇండెంట్ కోరాలని సూచించారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా 1,30 ,000 మొక్కలు సిద్ధం చేయడం జరిగిందని . మాదకద్రవ్యాలు నివారణ, సైబర్ క్రైమ్ వంటి అంశా లపై మహిళా పోలీసుల తో ఓరియంటేషన్ కార్యక్రమం ఇవ్వడంజరుగుతుందన్నారు తల్లి పేరున విద్యార్థులు తప్పనిసరిగా మొక్కలు నాటే కార్య క్రమం నిర్వహిం చాల న్నారు. తల్లిదండ్రులు విద్యార్థులకు ఉపాధ్యా యులకు మధ్యాహ్న సహపంక్తి భోజనం ఏర్పాటు చేయాలని సూచించారు.